చతుర్వేదాలు

116 భాషలు

- వ్యాసం
- చర్చ
  - చదువు
  - సవరించు
  - చరిత్ర

పరికరాల పెట్టె

స్వరూపం
దాచు

పాఠ్యం

- చిన్న
  ప్రామాణిక
  పెద్ద

వెడల్పు

- ప్రామాణిక

వెడల్పుగా
రంగు (beta)

•

ఆటోమాటిగ్గా

ప్రకాశవంతంగా

చీకటిగా
వికీపీడియా నుండి

ధారావాహిక లోని భాగం

హిందూధర్మం

• హిందుత్వ
• చరిత్ర
విస్తరించు
భావనలు
విస్తరించు
భారతీయ దర్శనములు
విస్తరించు
హిందూ దేవతలు
విస్తరించు
ధర్మశాస్త్రములు
విస్తరించు
అభ్యాసములు
విస్తరించు
తత్వవేత్తలు

విస్తరించు
ఇతర విషయములు

హిందూమత పదకోశం

• v

• t
• e

ఈ వ్యాసానికి సంబంధించిన రచనలు

హిందూధర్మశాస్త్రాలు

వేదములు (శ్రుతులు)

ఋగ్వేదం · యజుర్వేదం

సామవేదము · అధర్వణవేదము

వేదభాగాలు

సంహిత · బ్రాహ్మణము

అరణ్యకము · ఉపనిషత్తులు

ఉపనిషత్తులు

ఐతరేయ · బృహదారణ్యక

ఈశ · తైత్తిరీయ · ఛాందోగ్య

కఠ · కేన · ముండక

మాండూక్య ·ప్రశ్న

శ్వేతాశ్వర

వేదాంగములు (సూత్రములు)

శిక్ష · ఛందస్సు

వ్యాకరణము · నిరుక్తము

జ్యోతిషము · కల్పము

స్మృతులు

ఇతిహాసములు

మహాభారతము · రామాయణము

పురాణములు

ధర్మశాస్త్రములు

ఆగమములు

శైవాగమం · వైఖానసము ·పాంచరాత్రము

దర్శనములు

సాంఖ్య · యోగ

వైశేషిక · న్యాయ

పూర్వమీమాంస · ఉత్తరమీమాంస

ఇతర గ్రంథాలు

భగవద్గీత · భాగవతం

విష్ణు సహస్రనామ స్తోత్రము · త్రిమతాలు

లలితా సహస్రనామ స్తోత్రము · శక్తిపీఠాలు

శివ సహస్రనామ స్తోత్రము

త్రిమూర్తులు · తిరుమల తిరుపతి

పండుగలు · పుణ్యక్షేత్రాలు

... ·...

ఇంకా చూడండి

మూస : హిందూ మతము § వర్గం : హిందూమతం

హిందూ సనాతన ధర్మంలో అత్యంత మౌలికమైన ప్రమాణంగా వేదాలను గుర్తిస్తారు. వేదములను శ్రుతులు (వినబడినవి) అనీ, ఆమ్నాయములు అనీ అంటారు. "విద్"
అనే ధాతువుకు "తెలియుట" అన్న అర్ధాన్నిబట్టి వేదములు భగవంతునిద్వారా "తెలుపబడినవి" అనీ, అవి ఏ మానవులచేతనూ రచింపబడలేదు అనీ విశ్వాసము. కనుకనే వేదాలను అపౌరుషేయములు అని కూడా అంటారు. వేదములను తెలిసికొన్న ఋషులను ద్రష్టలు అని అంటారు. ద్రష్ట అంటే దర్శించినవాడు అని అర్ధం. హిందూ శాస్త్రాల ప్రకారం వేదాలను ఋషులు భగవంతుని నుండి విని గానం చేశారు. అందుకే వీటిని శ్రుతులు అని కూడా అంటారు.

ఏనం విందంతి వేదేన తస్మాద్వేదస్య వేదతా,, (ఇష్టప్రాప్తి, అనిష్ఠపరిహారం) కావల్సిన వాటిని తీర్చి అక్కర్లేని వాటిని రాకూండా చేసే ఆధ్యాత్మిక ఉపాయమే వేదం

వేదాలకు పేర్లు
[మార్చు]

వేదాలకు (1). శ్రుతి, (2). అనుశ్రవం, (3). త్రయి, (4). సమమ్నాయము, (5). నిగమము, (6). ఆమ్నాయము, (7). స్వాధ్యాయం, (8). ఆగమం, (9). నిగమం అని తొమ్మిది పేర్లున్నాయి.

1. శ్రుతి - గురువు ఉచ్చరించినదాన్ని విని అదేవిధముగా శిష్యుడు ఉచ్చరిస్తూ నేర్చుకుంటాడు.
2. అనుశ్రవం - గురువు ఉచ్చరించినదాన్ని సరిగా తిరిగి అదేవిధముగా శిష్యుడు ఉచ్చరిస్తూ ఉంటాడు.
3. త్రయి - ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదములను కలిపి "త్రయి" అని పేరు.
4. సమమ్నాయము - ఎల్లప్పుడూ అభ్యసింపబడునవి.
5. నిగమము - భగవంతుని నిశ్వాస రూపములో బయలు పడేవి. యాస్కుడు నిగమము అని వీటిని వ్యవహరించాడు.

6. ఆమ్నాయము - ఆవృత్తి లేదా మననం ద్వారా నేర్చుకోబడే విద్య.
7. స్వాధ్యాయం - స్వాధ్యాయం అంటే—స్వ అధ్యయనం అంటే మనల్ని మనం విశ్లేషించుకోవడం
8. ఆగమం - భగవంతుని నిశ్వాస రూపములో బయలు పడేవి.
9. నిగమం - యాస్కుడు నిగమము అని వ్యవహరించాడు.

వేదాలు సంఖ్య
[మార్చు]

వేదంలోని ఋక్కులు, యజస్సులు, సామలు అన్నీ కలిసి ఒకే ఒక వేదరాశిగా ఉండేది. ఎవరయినా వేదం నేర్చుకునేవారు చేయాలంటే మొత్తం వేదరాశిని అధ్యయనము చేయాల్సిందే. కృతయుగం నుండి ద్వాపరయుగం వచ్చేసరికి వేదరాశిని అధ్యయనము చేయవలెనంటే బహుకష్టమని ఎక్కువ మంది అంతగా ఉత్సాహము చూపించే వారు కాదు. మొదట కలగలుపుగా ఉన్న వేదరాశి (వేదాలను) ని వ్యాస మహర్షి ఒక క్రమం ప్రకారం విభజించాడు. ఈ వేదరాశిని వ్యాసుడు ఋక్కులు అన్నింటిని ఋక్సంహితగాను, యజస్సులు అన్నింటిని యజుస్సంహితగాను, సామలన్నింటినీ సామసంహితగాను విడదీసి అలాగే అథర్వమంత్రాలన్నీ ఒకచోట చేర్చి అథర్వసంహితగా తయారు చేసాడు. కనుకనే ఆయన భగవానుడు వేదవ్యాసుడు అయ్యాడనీ చెబుతారు. అలా నాలుగు వేదాలు మనకు లభించాయి.

1. ఋగ్వేదము
2. యజుర్వేదము
3. సామవేదము
4. అధర్వణవేదము

వ్యాసుడు అలా వేదాలను విభజించి తన శిష్యులైన పైలుడు,
వైశంపాయనుడు, జైమిని, సుమంతుడు అనేవారికి ఉపదేశించాడు. వారు తమ శిష్యులకు బోధించారు. అలా గురుశిష్యపరంపరగా ఈ నాలుగు వేదాలు వేల సంవత్సరాలుగా తరతరాలకూ సంక్రమిస్తూ వచ్చాయి. వేదాలను ఉచ్ఛరించడంలో స్వరానికి చాలా ప్రాముఖ్యత ఇస్తారు.

అన్ని వేదాలూ కలిపి 1180 అధ్యాయాలు, లక్షపైగా శ్లోకాలు ఉండాలని అంటారు. కాని ప్రస్తుతం మనకు లభించేవి 20,023 మాత్రమే (ఈ సంఖ్య 20,379 అని కూడా అంటారు).

మళ్ళీ ఒక్కొక్క వేదంలోను నాలుగు ఉపవిభాగాలున్నాయి. అవి

1. మంత్ర సంహిత
2. బ్రాహ్మణము
3. ఆరణ్యకము
4. ఉపనిషత్తులు

ఈ విభాగాలలో మొదటి రెండింటిని "కర్మకాండ" అనీ, తరువాతి రెండింటిని "జ్ఞానకాండ" అనీ అంటారు.

ఋగ్వేదము
[మార్చు]

ప్రపంచంలో అత్యంత పురాతనమైన గ్రంథాలలో ఒకటిగా
చెప్పబడే ఋగ్వేదంలో ఒక పేజీ.

ఋగ్వేదము తొలుత సామాన్య శకం 1700 ప్రాంతములో ఉచ్చరించబడింది. ఋగ్వేదాన్ని దర్శించినప్పుడు ఆ వేదాన్ని ఒక రూపుతో దర్శించారు కనుక ఋగ్వేద పురుష అని వ్యవహరిస్తారు.
ఋగ్వేదః శ్వేత వర్ణస్యాత్ ద్విభుజో రాసబాననః |
అక్షమాలాదరః సౌమ్యః ప్రీతో వ్యాఖ్యా కృతో ద్యమః ||

ఋగ్వేద పురుషుడు తెలుపు రంగులో ఉంటాడట. గాడిద ముఖం కలిగి ఉంటాడట. చేతిలో మాల ధరించి ఉంటాడట. ప్రశాంతంగా కనిపిస్తూ వేదాన్ని అందించాడట. సంహితలు ఎనిమిది ఆష్టకములుగా ఉంటుంది. ఒక్కో అష్టకం ఎనిమిది అధ్యాయాలుగా ఉంటుంది. మొత్తం 1028 సూక్తులుగా ఉంటుంది. 10552 ఋక్కులు (మంత్రాలు) ఉంటాయి. మొత్తం 397265 అక్షరాలు ఉంటాయి. ఈ మొత్తం 21 శాఖలుగా విభజించారు. సంహితలని ఆ శిష్యుల పేర్ల రూపుతో వ్యాస, పైల, ఇంద్రప్రమాతి, మాండుకేయ, సత్య స్రవస్, సత్య హిత మరియూ సత్యశ్రీగా విభజించారు. ఒక్క సత్యశ్రీ శాఖను తీసుకుంటే అది వారి శిష్యులైన సాఖల, సాఖపూణి మరియూ భాష్కల అని మూడుగా విభాగం అయ్యింది. సాఖల మరో ఐదు భాగాలుగా, భాష్కల నాలుగు భాగాలుగా విభాగం అయ్యింది.

ఋగ్వేదంలో ఉపవేదంగా ఆయుర్వేదం ఉంటుంది. బ్రాహ్మణాలు నాలుగు భాగాలుగా, అవి పైంగ, బహ్-వ్రిచ, ఆశ్వలాయణ, గాలవ బ్రాహ్మణాలుగా విభాగం అయ్యాయి. ఆరణ్యకాలలో ఉపనిషత్తులు ఉంటాయి. అవి నిర్వాణ, ఐతరేయ, బహ్-వ్రిచ, సౌభాగ్య, కౌశీతకి, ముద్గల, నాథబిందు, త్రిపుర, ఆత్మ ప్రభోద మరియూ అక్షరమాలిక అని పది ఉపనిషత్తులుగా ఉంటాయి.

యజుర్వేదము
[మార్చు]

యజుర్వేద పురుషుడిని ఇలా దర్శించారు.
అజస్యపీత వర్ణస్యాత్ యజుర్వేదో అక్షసూత్ర ద్రుత్ |
వామే కులిసపాణిస్తూ భూతిదో మంగళప్రదః ||
మేక ముఖం కలిగి పసుపు రంగులో ఉంటాడు. ఎడమ చేతిలో కర్ర పట్టుకొని ఉంటాడు. సంపదలని, శుభముని ఇచ్చేలా ఉంటాడు.
యజుర్వేదం రెండు భాగాలు ఉంటుంది. శుక్ల యజుర్వేదం మరియూ కృష్ణ యజుర్వేదం. శుక్ల యజుర్వేదం కాన్వ మరియూ మాద్యందిన అనే శాఖలుగా ఉంటుంది. కృష్ణ యజుర్వేదం తైత్తిరీయ, మైత్రాయణి, కఠ మరియూ కపిస్తల అనే శాఖలుగా

ఉంటుంది.
కాన్వ శాఖ 40 అధ్యాయాలు, 328 అనువాకాలు, 2086 మంత్రాలుగా ఉంటుంది. మాద్యందిన 40 అధ్యాయాలు, 303 అనువాకాలు, 1975 మంత్ర ఖండాలు, 3988 మంత్రాలు, 29626 పదాలు, 88875 అక్షరాలుగా ఉంటుంది. ఇంత లెక్కతో జాగ్రత్తగా బద్రపరిచారు. తైత్తిరీయ శాఖ 7 ఖాండాలు, 44 ప్రపాతకాలు, 635 అనువాకాలుగా ఉంటుంది. మైత్రాయణి శాఖ 4 ఖాండాలు, 54 ప్రపాతకాలు, 2144 మంత్రాలుగా ఉంటుంది. కఠ శాఖ 5 ఖాండాలు, 40 ఆధ్యాయాలు, 13 అనువాచకాలు, 843 అనువాకాలు మరియూ 3091 మంత్రాలుగా ఉంటుంది. బ్రహ్మణాలు చరక, కాతక, తుంబుర, జాబల, కన్కతి, స్వేతాస్వేతర, మైత్రాయణి, ఖాందికేయ, హారిద్ర, ఆహ్వరాక, ఔకేయ మరియూ చాగలేయ అనే శాఖలుగా ఉంటుంది. శుక్ల యజుర్వేద ఉపనిషత్తులు ఈసావాస్య, బృహదారణ్యక, జాబాల, సుభాల మొదలైనవి. కృష్ణ యజుర్వేద ఉపనిషత్తులు కఠ, తైత్తిరీయ, స్వేతాస్వేతర మొదలైనవి.

సామవేదము
[మార్చు]

సామ వేద పురుషుడిని ఇలా దర్శించారు.
నీలోత్పలధలశ్యామోః సామవేదో హయాననః |
అక్షమాలాఅన్వితోదక్షే వామే కుంభదారణ స్మృతః ||
కృష్ణుడి వంటి నీలి రంగులో, గుఱ్ఱపు ముఖం కలిగి, ఒక చేతిలో కొరడా కలిగి, ఎడమ చేతిలో కుండ కలిగి ఉంటాడు. సామవేదం మొత్తం 1065 శాఖలుగా ఉంటుంది. అందులో ముఖ్యమైనవి తొమ్మిది. రాణాయణ, సాట్యాయన, సార్యముగ్ర, కల్వల, మహా కల్వల, లాంగల, కౌతుమీయ, గౌతమీయ, జైమినీయ అని ముఖ్య శాఖలు. అందులో రాణాయణ, కౌతుమీయ మరియూ జైమినీయ అనేవి మాత్రం ఉన్నాయి. మిగతా శాఖలు లభించడం లేదు. సామవేద సంహితలు పూర్వర్చిక, ఉత్తరార్చిక మరియూ ఆరణ్యకాలుగా ఉంటుంది. పూర్వర్చిక 6 ప్రాతకాలు, 59 దషతీలు, 585 మంత్రాలుగా ఉంటుంది. ఉత్తరార్చిక 9 ప్రాతకాలు, 120 దషతీలు, 1220 మంత్రాలుగా ఉంటుంది. ఆరణ్యకాలు 55 మంత్రాలుగా ఉంటుంది.
బ్రాహ్మణాలు భాల్లవి, కాలబవి, రౌరుకి, సాట్యాయన అని నాలుగు భాగాలుగా ఉంటుంది.
ఉపనిషత్తులు చాందోగ్య, కేన, మైత్రాయణి, తల్వకారీయ మరియూ మహోపనిషత్తులుగా ఉంది.

అధర్వణవేదము
[మార్చు]

ఆదర్వణ వేద పురుషుడిని ఇలా దర్శించారు.
ఆధర్వణాభిదో వేదో ధవళో మర్కటాననః |
అక్షమాలాన్వితో వామే దక్షే కుంభదరః స్మృతః ||
తెలుపు రంగులో, కోతి ముఖం కలిగి, కుడి చేతిలో మాల ధరించి, కుండ కలిగి ఉంటాడు. ఆదర్వణ వేదం 15 శాఖలు, 20 ఖండాలు, 736 సూక్తాలుగా ఉంటుంది. పైప్పాలద, సౌనక అనే శాఖలు మాత్రం లభిస్తున్నాయి.
శిల్పవేదం ఉపవేదంగా ఉంది.

వేదముల ఉపవిభాగాలు

[మార్చు]

ఒక్కొక్కవేదంలోను, మళ్ళీ నాలుగు ఉప విభాగాలున్నాయి. అవి

మంత్ర సంహిత
[మార్చు]

ఇది వేదాలలోని మంత్రభాగం. స్తోత్రాలు, ఆవాహనలు ఇందులో ఉంటాయి. అన్నింటికంటే ఋగ్వేదసంహిత అత్యంత పురాతన, ప్రముఖ గ్రంథము. హిందూ తత్వవేత్తలకు పవిత్రము. ప్రకారం యజ్ఞాన్ని నిర్వహించే
వానిని హోత అంటారు. యజుర్వేదసంహిత ఎక్కువగా వచనరూపంలో ఉంది.
దీనిని అధ్వర్యులు, అనగా యజ్ఞాలు నిర్వహించేవారు ప్రధానంగా ఉపయోగిస్తారు. ఋగ్వేద మంత్రాలకు అనుబంధంగా ఇది ఉంటుంది. సామవేద
సంహిత ఉద్గాత్రులచే, అనగా సామవేద పురోహితులచే గానం చేయబడే భగవస్తుతి. యజ్ఞంలో అధర్వవేద సంహితను చదివే పురోహితుని బ్రహ్మ అంటారు. మిగలిన ముగ్గురు పురోహితులు చదివే మంత్రసంహితలలో దొర్లే దోషాలను, యజ్ఞకార్యంలో సంభవించే పొరపాటులను సరిచేయడానికి అధర్వవేద సంహిత చదువుతారు.

బ్రాహ్మణము
[మార్చు]

సంహితలోని మంత్రమునుగాని, శాస్త్రవిధినిగాని వివరించేది. యజ్ఞయాగాదులలో వాడే మంత్రాల వివరణను తెలిపే వచన రచనలు. ఇది గృహస్తులకు ఎక్కువగా వినియోగపడుతుంది. ఋగ్వేదంలో ఐతరేయ బ్రాహ్మణము, సాంఖ్యాయన బ్రాహ్మణము అనే రెండు విభాగాలున్నాయి. అలాగే శుక్ల
యజుర్వేదంలో శతపథబ్రాహ్మణము, కృష్ణ యజుర్వేదంలో తైత్తిరీయ బ్రాహ్మణము, మైత్రాయణ బ్రాహ్మణము ఉన్నాయి. సామవేదంలో బ్రాహ్మణాల పేర్లు
- తండ్య (పంచవింశ), షడ్వింశ, ఛాందోగ్య, అదభుత, ఆర్షేయ, ఉపనిషత్ బ్రాహ్మణములు. అధర్వణ వేదం లోని బ్రాహ్మణమును గోపథ బ్రాహ్మణము అంటారు.

అరణ్యకము
[మార్చు]

ఆరణ్యకములు అనగా అడవులకు సంబంధించిన విషయాలు. వివిధ కర్మ, యజ్ఞ కార్యముల అంతరార్ధాలను వివరించేవి.
ఇవి బ్రాహ్మణములకు, ఉపనిషత్తులకు మధ్యస్థాయిలో ఉంటాయి. ఇవి కూడా బ్రాహ్మణాలలాగానే కర్మవిధులను ప్రస్తావిస్తాయి. కాని వీటిలో కర్మలయొక్క భౌతిక భాగం ఉండదు. కర్మలవెనుక ఉన్న నిగూఢమైన తత్వాలమీది ధ్యానానికి ఆరణ్యకాలు ఎక్కువ ప్రాధాన్యతనిస్తాయి. సన్యాసాశ్రమం తీసుకోవడానికి ముందుగా వానప్రస్థంలో ఉన్న వారికి అరణ్యకములు ఎక్కువ ఉపయోగకరములు.

ఉపనిషత్తులు
[మార్చు]

ఉపనిషత్తులు అంటే బ్రహ్మవిద్య, జీవాత్మ, పరమాత్మ, జ్ఞానము, మోక్షము, పరబ్రహ్మ స్వరూపమును గురించి వివరించేవి. నాలుగు వేదాలకు కలిపి 1180

ఉపనిషత్తులు ఉన్నాయి. కాని వీటిలో 108 ఉపనిషత్తులు మాత్రమే చదవదగ్గవి అని చెబుతారు.

యజ్ఞాలలో వేదమంత్రాలు
[మార్చు]

ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని ఐహిక సంపత్తిని, మోక్షాన్ని సంపాదించి పెట్టేవి యజ్ఞాలు. యజ్ఞ నిర్వహణ చాలా కష్టమైన పని. ఆ యజ్ఞ నిర్వహణలో నలుగురు పురోహితులుంటారు.

• హోత: ఋగ్వేదంలోని స్తోత్రాలను క్రమంగా పఠించేవాడు.
• అధ్వర్యుడు: యజుర్వేదంలో చెప్పిన ప్రకారం యజ్ఞకర్మలను యధావిధిగా
నిర్వహించేవాడు.
• ఉద్గాత: సామగీతాలను గానం చేసేవాడు.
• బ్రహ్మ: అధర్వణ వేద పండితుడు. యజ్ఞాన్ని మొదటినుండి చివరివరకూ
పర్యవేక్షించేవాడు.

వేదముల ప్రాముఖ్యత
[మార్చు]

హిందూమతము నకు, సంస్కృతికి, సంస్కృత భాషకు వేదములు అత్యంతమౌలికమైన ప్రామాణిక సాహిత్యము. దాదాపు అన్ని తత్వములవారు వేదముల ఆధారముగా తమ వాదనను సమర్ధించుకోవడం
పరిపాటి. శాక్తేయము, వైష్ణవము, శైవము, అద్వైతము, విశిష్టాద్వైతము, ద్వైతము - ఇలా ఎన్నో తత్వమార్గాలవారు -తమదే వేదాలకనుగుణంగా ఉన్న మార్గము-- అని వాదించి, తమ తమ తర్కాలను సమర్ధించుకొన్నారు. వేదాల ప్రభావం మతానికే పరిమితం కాదు. పాలనా పద్ధతులు, ఆయుర్వేదము, ఖగోళము, దైనందిన ఆచారాలు - ఇలా ఎన్నో నిత్యజీవనకార్యాలు వేదాలతో ముడివడి ఉన్నాయి. అయితే బౌద్ధం వంటి సిద్ధాంతాలు మాత్రం వేదాలను పూర్తిగా త్రోసి పుచ్చాయి.

వేదాంగములు
[మార్చు]

వేదాలు ముఖ్యంగా ఋగ్, యజుస్, సామ మరియూ ఆదర్వణ విభాగాలుగా ఉన్నాయి. అందులో ఎంతో జ్ఞానం నిగూఢమై ఉంది. మరి ఆ అర్థాన్ని ఎట్లా తెలుసుకోవడం? వేదాన్ని అర్థం చేసుకోవడానికి మన ఋషులు వాటికి ఎన్నో వివరణ గ్రంథాలను ఇచ్చారు. వేద రాశి యొక్క అర్థ నిర్ణయాని కొరకు. వీటినే వేదాంగాలు అని అంటారు. అవి ఆరు.

1) శిక్ష
2) వ్యాకరణము
3) ఛందస్సు
4) నిరుక్తము
5) జ్యోతిష్యము
6) కల్పము

1. శిక్షా
వేద శబ్దాల మూలాలు, ధాతువులని బట్టి ఆయా శబ్దాల ఉచ్చారణ, స్వరములని చెప్పేది. వేదాన్ని ఎట్లా పలకాలో తెలుపుతుంది.
2. వ్యాకరణం
కొన్ని శబ్దాలు ఒక్కో చోట ఒక్కోలా ఉచ్చరించాల్సి ఉంటుంది, అవి ఎట్లాలో చెప్పేది వ్యాకరణం. ఎన్నో ధాతువుల నుండి అర్థాన్ని చెబుతాయి. ఉదాహరణ మనవ అనే పదం మను అనే మహర్షి యొక్క సంతతి కనక మానవ అయ్యింది.
3. కల్పకం
వేద యజ్ఞంకోసం చేయాల్సిన యాగ శాల, వేదిక ఎట్లా ఉండాలి అనే విషయాలను తెలిపేది కల్పకం.
4. నిరుక్తం
పదాలు ఎట్లా తయారు అయ్యాయో తెలుపుతుంది. మనుష్య అనే పేరు ఎట్లా వచ్చింది అంటే 'మత్వా కర్మాణి సీవ్యతి'. లోకానికి ఏది కావాలో ముందే ఆలోచించి చేసే వాడు కనక మనిషి అని పేరు.
5. ఛందస్సు
ఛందస్సు అనేది వేద మంత్రాలలోని అక్షరాలను కొలిచేది, శబ్దాల అర్థాలను వివరిస్తుంది. విష్ణుసహస్రనామాలు ఉండేవి అనిష్ఠుప్ ఛందస్సు, అంటే శ్లోకంలో 32 అక్షరాలు ఉంటాయి. నాలుగు భాగాలు చేస్తే ఒక్కో భాగానికి 8 అక్షరాలు ఉంటాయి. గాయత్రి మంత్రానికి పేరు ఛందస్సుతో ఏర్పడింది. గాయత్రి అనేది ఛందస్సు. కొందరు గాయత్రి మంత్రం అనగానే ఒక స్త్రీమూర్తిని బొమ్మగా వేసి చూపిస్తారు, కాని అది తప్పు. గాయత్రి మంత్రం ప్రతిపాదించే దేవత నారాయణుడు. అందుకే సంధ్యావందనం చేసేప్పుడు సూర్యమండలం మధ్యవర్తిగా ఉండి నడిపేవాడు నన్నూ ప్రేరేపించుగాక అని కోరుతారు. నారాయణుడు ఆ మంత్రం యొక్క దేవత. ఉత్పలమాల, చంపకమాల అనేవి తెలుగులో ఛందస్సు. ఆ పదాలు స్త్రీలింగ శబ్దాలు, అట్లానే గాయత్రి ఛందస్సు కూడా.
6. జ్యోతిషం
మనం ఆచరించాల్సిన పనులు ఎప్పుడు, ఏమి, అట్లా చేయాలో తెలిపేది. చంద్రుడిని బట్టి, సూర్యుడిని బట్టి, ఋతువులని బట్టి కాలాన్ని చెబుతుంది.
వీటినే షడంగాలు అని చెబుతారు. ఇవి వేదం యొక్క అర్థాన్ని నిర్ణయించేవి.

ఋగ్వేదం
96 భాషలు
• వ్యాసం
• చర్చ
• చదువు
• సవరించు
• చరిత్ర

పరికరాల పెట్టె

•
•
•
•
•

స్వరూపం
దాచు
పాఠ్యం

- చిన్న
- ప్రామాణిక
- పెద్ద

వెడల్పు

- ప్రామాణిక
- వెడల్పుగా

రంగు (beta)

- ఆటోమాటిగ్గా
- ప్రకాశవంతంగా
- చీకటిగా

వికీపీడియా నుండి
(ఋగ్వేదము నుండి దారిమార్పు చెందింది)

ధారావాహిక లోని భాగం

హిందూధర్మం

• హిందుత్వ
• చరిత్ర
విస్తరించు
భావనలు
విస్తరించు
భారతీయ దర్శనములు
విస్తరించు
హిందూ దేవతలు
విస్తరించు
ధర్మశాస్త్రములు
విస్తరించు
అభ్యాసములు
విస్తరించు
తత్వవేత్తలు
విస్తరించు
ఇతర విషయములు

హిందూమత పదకోశం

• v

• t
• e

ఈ వ్యాసానికి సంబంధించిన రచనలు

హిందూధర్మశాస్త్రాలు

వేదములు (శ్రుతులు)

ఋగ్వేదం · యజుర్వేదం

సామవేదము · అధర్వణవేదము

వేదభాగాలు

సంహిత · బ్రాహ్మణము

అరణ్యకము · ఉపనిషత్తులు

ఉపనిషత్తులు

ఐతరేయ · బృహదారణ్యక

ఈశ · తైత్తిరీయ · ఛాందోగ్య

కఠ · కేన · ముండక

మాండూక్య ·ప్రశ్న

శ్వేతాశ్వర

వేదాంగములు (సూత్రములు)

శిక్ష · ఛందస్సు

వ్యాకరణము · నిరుక్తము

జ్యోతిషము · కల్పము

స్మృతులు

ఇతిహాసములు

మహాభారతము · రామాయణము

పురాణములు

ధర్మశాస్త్రములు

ఆగమములు

శైవాగమం · వైఖానసము ·పాంచరాత్రము

దర్శనములు

సాంఖ్య · యోగ

వైశేషిక · న్యాయ

పూర్వమీమాంస · ఉత్తరమీమాంస

ఇతర గ్రంథాలు

భగవద్గీత · భాగవతం

విష్ణు సహస్రనామ స్తోత్రము · త్రిమతాలు

లలితా సహస్రనామ స్తోత్రము · శక్తిపీఠాలు

శివ సహస్రనామ స్తోత్రము

త్రిమూర్తులు · తిరుమల తిరుపతి

పండుగలు · పుణ్యక్షేత్రాలు

... ·...

ఇంకా చూడండి

మూస:హిందూ మతము § వర్గం :హిందూమతం

ఋగ్వేదం అత్యంత పురాతనమైన వేదము . ఇది ప్రధానంగా యాగాలలో దేవతాహ్వానానికి ఉపయోగించేది . ఋగ్వేదం దేవ వేదంగా చెప్పబడింది . ఋగ్వేదం అష్టకాలు , మండలాలు అనే విభాగాలతో కూడి ఉంది . అష్టకాలలో అధ్యాయాలు , అధ్యాయలలో వర్గాలూ ఉంటాయి . మండలాలలో అనువాకాలూ, అనువాకాలలో సూక్తాలు వుంటాయి. మొత్తం 1017 సూక్తాలు 10,580 ఋక్కులు 1,53,826 శబ్దాలు , వాటిలో 4,32,000 అక్షరాలు ఉన్నట్లు మహర్షి శౌనకుని వర్ణన . ఋగ్వేదం పద్యరూపంలో ఉంటుంది . ఋగ్వేదానికి ఐదు శాఖలున్నాయి . అవి 1 శాకల, 2 బాష్కల , 3 ఆశ్వలాయన, 4 మాండూక్య , 5 సాంఖ్యాయన. వీటిలో మొదటిదైన శాకల తప్ప ఇంకేవీ అందుబాటులో లేవు .

ఋగ్వేదంలోని కొన్ని సూక్తాలు పురాణ గాథలు తెలుపుతాయి . దీనిలో సామాజిక ప్రవర్తన గురించి చక్కగా వర్ణించబడింది . ఋగ్వేదం కామితార్థాలను తీర్చే వేదంగా పరిగణిస్తారు . వర్షాలు పడాలంటే *□□□□□□□ □□□□□□□□* పఠించాలని సూచింపబడింది . "ఆ నో భద్రాః క్రతవో యంతు విశ్వత " అనే సూక్త పఠనం మానవులను దీర్ఘాయుష్కులను చేస్తుందని నమ్ముతారు . శంకరాచార్యులు ఋగ్వేదాన్ని ప్రశంసించారు .

ఋగ్వేదం విజ్ఞానం

[మార్చు]

ఋగ్వేదంలోని ప్రథమ మండలంలోని అశ్వినీసూక్తంలో అశ్వినీ దేవతలు చేసిన చికిత్సలు వర్ణించబడ్డాయి ... ఖేలుడు అనే రాజు భార్య , యుద్ధంలో రెండు కాళ్ళు కోల్పోగా అగస్త్యముని సలహాతో వారు అశ్వినీ దేవతలను స్తుతిచేయగా వారు ఆమెకు ఇనుప కాళ్ళను అమర్చినట్లు వర్ణించ బడింది . దధీచి మహర్షికి ఇంద్రునిచే ఉపదేశింపబడిన మంత్రాన్ని తెలుసుకోవడానికి అశ్వినీ దేవతలు ఆయనకు ముందుగా తల తీసి జంతువు తలను అతికించి అతని నుండి 'ప్రవర్ణ ' అనే మంత్రాన్ని గ్రహించగానే ఇంద్రుడు దధీచి ముని తల నరకగానే అశ్వినీ దేవతలు వెంటనే దధీచి ముని తలను తిరిగి అతికించినట్లు వర్ణించబడింది . ఇలాంటి అతిసూక్ష్మాతి సూక్ష్మమైన శస్త్ర చికిత్సలు ఋగ్వేదంలో వర్ణించబడ్డాయి .

అగ్నిసూక్తంలో విద్యుత్తు పోలిన వర్ణన □□□□.*□□□□□□* లో శబ్ద ప్రయోగం ద్వారా ధ్వని తరంగాల ప్రసారం గురించి వర్ణించబడింది . ఋగ్వేదంలో *□□□□□□ □□□□□□□□□□ □□□□□□□□□*□□ సంకేత పదరూపంలో నేటి టెలిఫోను ఆధారిత వర్ణన ఉంది . మేఘాలు రూపాన్ని సంతరించుకోవడం , వర్షించడం లాంటి వృష్టి సంబంధిత జ్ఞానం ఋగ్వేదంలో ఉంది . *□ □□□□□ □□□□□□□ □□□□□, □□□□□ □□ □□□□ □□□□□ □□□□□□ □□□□□□□ □□□□□□□* అనే మంత్రం జలంలో విద్యుత్ దాగి ఉన్నట్లు వర్ణిస్తుంది . మేఘాల నిర్మాణం దానికి పట్టే సమయం ఋగ్వేదంలో వర్ణించ బడింది . పర్యావరణ సంబంధిత విషయాలు ఋగ్వేదంలో ఉన్నాయి . గణితానికి సంబంధించి *□□□□□□ □□□□□□ □□□ □□□" □□□□□□ □□□□□□□□□ □□□□□□□□□□□□□. □□□□□□□□ □□□□□□□ □□□□□□□□□□□□□□□□□□□.*

ఋగ్వేదంలోని విశేషాలు
[మార్చు]

• ఋగ్వేదం పది మండలాల గా విభజింపబడింది. ఇందులో 10,622 ఋక్కులు,
1,53,326 పదాలు, 4,32,000 అక్షరాలూ ఉన్నాయి. ఇందులో మొదటి యేడు మండలాలు పరబ్రహ్మమును అగ్ని అనే పేరుతోను, పదవ మండలంలో ఇంద్రునిగాను, మిగిలిన గీతములు బ్రహ్మమును విశ్వే దేవతలు గాను స్తుతిస్తున్నాయి. ఎనిమిది తొమ్మిదవ మండలాల్లో ముఖ్యమైన గీతములలో పరబ్రహ్మము వర్ణన ఉంది. 8 వ మండలంలో 92 గీతములు, 9 వ మండలంలో 114 గీతములు ఉన్నాయి. వీటిలో కొన్ని సోమలతను ప్రార్ధిస్తున్నాయి. మొత్తానికి పదవ మండలంలో నూటికి పైగా అనువాకాలున్నాయి. వీటిలో ఆ గీతములను రచించిన ఋషులు పేర్లు, అవి ఉద్దేశించిన దేవతలు, స్తుతికి కారణం ఉన్నాయి. ఋగ్వేదంలో ఐతరేయ బ్రాహ్మణం, ఐతరేయారణ్యకం,ఐతరేయోపనిషత్తు, కౌషీతకి
ఉపనిషత్తు ముఖ్యమైనవి.

[1]

శాఖలు
[మార్చు]

ఋగ్వేదంలోని నది పేర్లు గల
భౌగోళికం; (1) శ్వాత నది, లోయ, (2) హిందూ మతము శ్మశానం సంస్కృతులు, ఆ మేరకు కూడా సూచించబడ్డాయి

• ఋగ్వేదం మొత్తం 21 ప్రధాన శాఖలు ఉండేవి. ప్రధాన శాఖలు అయిన 19
కాలగర్భంలో కలసి పోయాయి. ప్రస్తుతము ఇప్పుడు దొరుకుతున్నది కేవలం ఒక శాఖ మాత్రమే.((అదే శాకల శాఖ))
• ఇంక ఉప శాఖలు ఏవీ దొరకడము లేదు. కానీ కొన్నింటికి, దాదాపుగా 20 ఉప
శాఖల పేర్లు మాత్రము మిగిలాయని, తెలుస్తున్నాయని ఉవాచ.

మండల విభాగం
[మార్చు]

• మండలాలు సంఖ్య = 10.

అష్టక విభాగం
[మార్చు]

• అష్టకములు సంఖ్య 8.
• అష్టకంలోని అధ్యాయాల సంఖ్య 8.
• అధ్యాయాలు సంఖ్య 64
• ఈ సంహితలో 64 అధ్యాయములు, 8 అష్టకములుగా విభజించ బడ్డాయి.
• ఋగ్వేదంలో ఋక్కులు సంఖ్య = 10472 + వాలఖిల్య సూక్తాల లోని ఋక్కులు =
80 కలిపి మొత్తం = 10552
• సూక్తములు సంఖ్య = 1017 + వాలఖిల్య సూక్తాల లోని ఖిల సూక్తములు = 11
కలిపి మొత్తం = 1028.
• వర్గములు సంఖ్య = 2006 + వాలఖిల్య సూక్తాల లోని వర్గములు = 18 కలిపి
మొత్తం = 2024
• ఋగ్వేదంలో అక్షరములు సంఖ్య = 3,94,221 + వాలఖిల్య సూక్తాల లోని
అక్షరములు = 3,044 కలిపి మొత్తం = 3,97,265.

వేదాలపై నిరాదరణ
[మార్చు]

• ఒకానొకనాడు, ఆచార్యుడు గురు స్థానములో ఉండి వేద విద్యను బోధించాడు.
అలా గురుశిష్య పరంపరగా వేదవిద్య వ్యాప్తి చెంది ప్రపంచ
మానావాళికి సభ్యత ను, సంస్కృతిని నేర్పించింది. అంతర్జాతీయ పుస్తక భాండాగారములో మొట్టమొదటి గ్రంథం ఋగ్వేదం అని ప్రపంచములోని మేధావులు అందరు ఏకగ్రీవముగా అంగీకరిస్తారు. విదేశీయులే వేదాలు విశ్వ విజ్ఞాన భాండాగార నిధులని మన వేద విజ్ఞానాన్ని ఎంతగానో ప్రశంసించారు. వేద విజ్ఞానాన్ని వెలుగులోకి తీసుకురావటానికి కొందరు విదేశీ పరిశోధకులు చేసిన శ్రమ, ప్రయత్నాలు ఎంతైనా ప్రశంసనీయం.
• కొన్ని సామాజిక ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సాంప్రదాయకులైన వేదజ్ఞుల
సంఖ్య తగ్గి, తద్వారా సరయిన ఆదరణ లభించక వేద విజ్ఞానం కొంతవరకూ అందుబాటులో లేకుండాపోతున్నది.

• Rigveda

మండల విభాగం
[మార్చు]

మండలాలు	మండల విభాగం సూక్తసంఖ్య	ఋక్కుల ు
1	191	2006
2	43	429
3	62	617
4	58	589
5	87	727
6	75	765
7	104	842
8	92	1635
9	114	1108
10	191	1754
మొత్తం	1,017	10,472
వాలఖిల్య సూక్తాలు	11	80
మొత్తం	1,028	10,552

[illegible]

[[illegible]]

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1	121	265	1370	48,931
2	119	221	1147	51,718
3	122	225	1209	47,636
4	140	250	1289	49,762
5	129	238	1263	48,022
6	124	313	1650	48,412
7	116	248	1263	47,562
8	146	246	1281	52,178
[illegible]	1,017	2006	10,472	3,94,221
[illegible]	11	18	80	3,044
[illegible]	1,028	2024	10,552	3,97,265

[illegible]

[మార్చు]

బుగ్వేదంలో తెల్పబడినట్లు దేవపదము, దేవతలు అంటే యుస్కముని
అర్థమును నిరుక్తమున వ్రాసియున్నాడు. 1. దానము: తమకున్నవి ఇతరులకు ఇచ్చుట దానము. వీరిని దేవపద మని పిలుస్తారు. 2. దీపనాత్: ప్రకాశింప చేయుట వలన సూర్యాదిలోకాలు దేవపదముచే పిలువబడుచున్నవి. 3. ద్యోతనము: సత్యమును, విద్యను ఉపదేశించుటచే పెద్దలు దేవపద మనబడుచున్నారు. 4.
ధ్యుస్థానము: అంతరిక్షమున ప్రకాశించు కిరణాలు ప్రాణములు, ప్రకాశకిరణాలు. అందుచేత దేవపదమని పిలువబడుచున్నవి. దేవతలు: శతపధ బ్రాహ్మణమున యాజ్ఞవల్క్యుడు శాకల్యునితో త్రయస్త్రింశ దేవ దేవాః సంతి అని వ్యావహారికమున 33 దేవతలు కలరు. 8 మనువులు, 11 రుద్రులు, 12 ఆదిత్యులు, ఇంద్రుడు, ప్రజాపతి కలిసి 33 గా దేవతలు భగవంతుని సృష్టిగా చెప్పబడింది. 1,అష్టమవసువులు: అగ్ని, భూమి, వాయువు, ఆకాశము, ప్రకాశమయుద్యువాకం, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు అనేవి 8 ఉన్నాయి. 2, ఏకాదశరుద్రులు: ప్రాణ, అపాన, ఉదాన, సమాన, వ్యాన, నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనుంజయ అని దశప్రాణములు, మనస్సు కలిసి పదకొండు. 3, ద్వాదశాదిత్యులు: చైత్రము మొదలు ఫాల్గుణం వరకు 12 నెలలు. 4, ఇంద్రుడు: విద్యుత్తు (మెరుపు) 5, ప్రజాపతి: యజ్ఞము పదార్థములు అన్నియు వీనియందు వుండుట వలన వస్తువులు అన్నారు. ఇవి శరీరము నుండి వెడలి పోవునపుడు మరణములన్నారు. బంధువులు రోదింతురు కావున రుదృలు అన్నారు. పండ్రెడు మాసాలు ఆయువును గ్రహించును గతించును కావున ఆదిత్యులన్నారు. జీవితో శరీరం విద్యుత్తు (మెరుపు) కల్గి వుండటం ఇంద్రుడు, వాయువు, వర్షజలము శుద్ధి చేయబడుటచే యజ్ఞముగా ప్రజాపతిగా పిలవబడుచున్నారు. మానవులు తమ జ్ఞాననేత్రంతో సర్వం గ్రహించవచ్చు. ఆచరించనూ వచ్చు. తమ నమ్మకమే నిజం మాత్రం కాదు. మతం అనేది మేలుకొలుపు కావాలి. దైవత్వం సృష్టి అనేదే దేవుడు అని భావించాలి.

• మండలం 1 (ఋగ్వేదం)
• బ్రాహ్మణాలు
• ఋగ్వేద కాలం తెగల జాబితా
• ఋగ్వేద భాష్య పదార్థ నిఘంటువు

ఏకేశ్వర వాదం
[మార్చు]

• 8 1,154 వరకు 1,156 సూక్తాలోని శ్లోకాలు (తదుపరి హిందూ మతం
దేవుడు) విష్ణు ప్రధానార్చలు కలిగి ఉంటాయి. ఒక సూక్తంలో భాగంగా ఉన్నపద్యం 1.164.46, విశ్వేదేవతలు అర్చనలు ప్రధానముగా తరచుగా ఉద్భవిస్తున్న ఏకత్వం లేదా ఏకేశ్వర వాదం, అనగా ఈశ్వరుఁ డొకఁడే యను మతము ఒక ఉదాహరణగా ఉటంకించబడింది.

యజుర్వేదం
62 భాషలు
• వ్యాసం
• చర్చ
• చదువు
• సవరించు

- చరిత్ర
  - [ ] పరికరాల పెట్టె

స్వరూపం
దాచు

పాఠ్యం

- ( ) చిన్న
- ( ) ప్రామాణిక
- ( ) పెద్ద

వెడల్పు

- ( ) ప్రామాణిక
- ( ) వెడల్పుగా

రంగు (beta)

- ( ) ఆటోమాటిగ్గా

ప్రకాశవంతంగా

చీకటిగా
వికీపీడియా నుండి
(యజుర్వేదము నుండి దారిమార్పు చెందింది)

ధారావాహిక లోని భాగం

హిందూధర్మం

• హిందుత్వ
• చరిత్ర
విస్తరించు
భావనలు
విస్తరించు
భారతీయ దర్శనములు
విస్తరించు
హిందూ దేవతలు
విస్తరించు
ధర్మశాస్త్రములు
విస్తరించు
అభ్యాసములు
విస్తరించు
తత్వవేత్తలు
విస్తరించు
ఇతర విషయములు

హిందూమత పదకోశం

• v

• t

• e

యజుర్వేదంలోని ఒక పుట
ఈ వ్యాసానికి సంబంధించిన రచనలు

హిందూధర్మశాస్త్రాలు

వేదములు (శ్రుతులు)

ఋగ్వేదం · యజుర్వేదం

సామవేదము · అధర్వణవేదము

వేదభాగాలు

సంహిత · బ్రాహ్మణము

అరణ్యకము · ఉపనిషత్తులు

ఉపనిషత్తులు

ఐతరేయ · బృహదారణ్యక

ఈశ · తైత్తిరీయ · ఛాందోగ్య

కఠ · కేన · ముండక

మాండూక్య ·ప్రశ్న

శ్వేతాశ్వర

వేదాంగములు (సూత్రములు)

శిక్ష · ఛందస్సు

వ్యాకరణము · నిరుక్తము

జ్యోతిషము · కల్పము

స్మృతులు

ఇతిహాసములు

మహాభారతము · రామాయణము

పురాణములు

ధర్మశాస్త్రములు

ఆగమములు

శైవాగమం · వైఖానసము ·పాంచరాత్రము

దర్శనములు

సాంఖ్య · యోగ

వైశేషిక · న్యాయ

పూర్వమీమాంస · ఉత్తరమీమాంస

ఇతర గ్రంథాలు

భగవద్గీత · భాగవతం

విష్ణు సహస్రనామ స్తోత్రము · త్రిమతాలు

లలితా సహస్రనామ స్తోత్రము · శక్తిపీఠాలు

శివ సహస్రనామ స్తోత్రము

త్రిమూర్తులు · తిరుమల తిరుపతి

పండుగలు · పుణ్యక్షేత్రాలు

... ·...

ఇంకా చూడండి

మూస : హిందూ మతము § వర్గం : హిందూమతం

వేదం అనగా ('విద్' అనే ధాతువు నుండి) 'జ్ఞానం' అని అర్ధం. యజుర్వేదం అంటే యాగాలు ఎలాచేయాలో చెప్పేది. యాగము, బలి, దానము మొదలైనవాటిని ఆచరించేటపుడు ఋత్విక్కులు[పురోహితులు] చెప్పే మంత్రాలు [పద్యాలు] యజుర్వేదంలో ఉన్నాయి.

యజ్ఞాలలో యజుర్వేదాన్ని అనిష్ఠించేవారికి "అధ్వర్యులు" అని పేరు.

కృష్ణ యజుర్వేదం లో తైత్తరీయ సంహితయందలి 7 అష్టకాలలో
[కాండాలు]44 పన్నాలు [అధ్యాయాలు]ఉన్నాయి. 651 అనువాకములు, 2198 పనసలు (ప్రకరణములు) ఉన్నాయి.

తైత్తరీయ బ్రాహ్మణం (పరాయితం)3 అష్టకాలలో [కాండాలు]38 పన్నాలు [అధ్యాయాలు]ఉన్నాయి. 378 అనువాకములు, 1841 పనసలు (ప్రకరణములు) ఉన్నాయి.

తైత్తరీయ ఆరణ్యకం 2 విభగాలు ఆరణ్యకం 5, ఉపనిషత్ 5, పన్నాలు [అధ్యాయాలు]ఉన్నాయి. 290 అనువాకములు, 621 పనసలు (ప్రకరణములు) ఉన్నాయి. మొత్తం 82 పన్నాలు [అధ్యాయాలు]ఉన్నాయి.1279 అనువాకములు, 4620 పనసలు (ప్రకరణములు) ఉన్నాయి. తైత్తరీయ కృష్ణ యజుర్వేదంలో సంహిత బ్రాహ్మణం కలిసి,

అధ్యయినం, సమన్వయం, ప్రయోగం, కష్టతరం కావటం వలన యాజ్ఞవల్క్య మహర్షి శుక్ల యజుస్సులను దర్శించారు సంహితయందలి 40 అధ్యాయాలలో స్తోత్రాలున్నాయి. అందులో 286 అనువాకములు, 1987 ప్రకరణములు ఉన్నాయి.

యజుర్వేద స్తోత్రాలలో ప్రజాపతి, పరమేష్ఠి, నారాయణుడు, బృహస్పతి, ఇంద్రుడు, వరుణుడు, అశ్విని మొదలైన దేవతల స్తుతులున్నాయి. ఈ స్తోత్రములకు కర్తలు వసిష్ఠుడు, వామదేవుడు, విశ్వామిత్రుడు. యజుర్వేదంలో ప్రాణహింస మంచిది కాదని చెప్పబడింది. బలులు నిషిద్ధమని శతపథ బ్రాహ్మణంలో ఉంది. కాలక్రమంలో యజుర్వేదం కృష్ణ యజుర్వేదము (తైత్తరీయ సంహిత), శుక్ల యజుర్వేదము (వాజసనేయ సంహిత) అని రెండుభాగాలుగా విభజింపబడింది. శుక్ల యజుర్వేద సంహిత యందు "ఉదాత్తము", "అనుదాత్తము", "స్వరితము", "ప్రచయము" అనే నాలుగు స్వరాలున్నాయి. బ్రాహ్మణము యందు "ఉదాత్తము", "అనుదాత్తము" అనే రెండు స్వరాలున్నాయి. కృష్ణయజుర్వేదానికి "ఉదాత్తము", "అనుదాత్తము", "స్వరితము", "ప్రచయము" అనే నాలుగు స్వరాలున్నాయి. శుక్ల యజుర్వేదంలోని ఈశావాస్యోపనిషత్తు చాలా ముఖ్యమైనదిగా భావింపబడుతున్నది.

ప్రస్థవన
[మార్చు]

• యజుస్సామ అథర్వణ వేదాలు నాలుగింటిలో రెండవది. ఋగ్వేదంలో మంత్రాలు ఋక్కులు, సామవేదంలో సామలు. ఇవి రెండూ కానివి యజుర్వేద మంత్రాలు. ‘‘శేషే యజుః’’ అని సూత్రం. ఇవి 109 వరకు ఉన్నాయంటారు. యజుర్వేద మంత్రాలు రెండు భాగాలు. ఒకటి శుక్ల యజుర్వేదం, రెండవది కృష్ణ యజుర్వేదం. శుక్ల యజుర్వేదానికి వాజ సనేయ సంహిత అనే పేరు కూడా ఉంది. వాజసని
అంటే సూర్యుడు. సూర్యుడి నుంచి యాజ్ఞవల్క్య ముని గ్రహించినది గనుక వాజసనేయం అనే పేరు వచ్చింది. వేద విభజన చేసిన వ్యాసుడి నుంచి వైశం పాయనుడు యజుర్వేదం నేర్చుకొన్నాడు. వైశంపాయనుడి నుంచి యాజ్ఞవల్క్యుడు తెలుసుకొన్నాడు. కాని, వైశంపాయనుడికీ, యాజ్ఞవల్క్యుడికీ మధ్య ఏదో వివాదం రావడం వల్ల యాజ్ఞవల్క్యుడు తాను నేర్చిన వేదాన్ని వదలి వేయవలసి వచ్చింది. (మంత్రాలను కక్కవలసి వచ్చిందనీ, అలా కక్కిన మంత్రాలను దేవతలు తిత్తిరి పక్షుల రూపంలో వచ్చి తినివేశారనీ ఒక కథ ఉంది. కక్కిన మంత్రాలు నల్లగా ఉండటం వల్ల వాటి సంహితకు కృష్ణ యజుర్వేదం అనే పేరు వచ్చిందంటారు. ఏదో ఒక గూఢార్థంతో ఈ కథను ప్రచారంలోకి తెచ్చి ఉంటారు. యాజ్ఞవల్క్యుడు వదలు కొన్నప్పటికీ ఆయన నుంచి అప్పటికే తెలుసుకొని ఉన్న కొందరు శిష్యులు వాటిని భద్రపరచి ఉంటారు.) నేర్చుకొన్నది పోయినందుకు బాధపడిన యాజ్ఞవల్క్యుడు సూర్యుడిని ఉపాసించి తిరిగి యజుర్వేదాన్ని సంపాదించాడు. అదే శుక్ల యజుర్వేదం. (శుక్ల అంటే తెలుపు. కృష్ణ
అంటే నలుపు.) యజుర్వేదం అలా రెండు శాఖలుగా వ్యాప్తిలోకి వచ్చింది. వైశంపాయనుడు నేర్పినది కృష్ణ యజుర్వేదమని, సూర్యుడు చెప్పినది శుక్ల యజుర్వేదమని రెండు శాఖలు వాడుకలోకి వచ్చాయి. అనే శబ్దం యజుస్‌, వేదం
అనే రెండు పదాల కలయిక. యజ్ అనే ధాతువు నుంచి ఏర్పడింది. యజ్ఞం అనే శబ్దమూ నుంచి వచ్చినదే. అంటే ఆరాధించడం, పూజించడం లాంటి అర్థాలు ఉన్నాయి. కర్మకాండను తెలియజేసే మంత్రాలు యజుస్సులు. యజ్ఞాలు ఎలా జరగాలో ఈ మంత్రాల వల్ల తెలుస్తుంది. యజుర్వేద మంత్రాలు సాధారణంగా
గద్యరూపంలోనే ఉంటాయి. (పాదబద్ధా, గీతంతు సామ, గద్యం యజుర్మంత్రః) బ్రాహ్మణాలతో కలసిన యజుర్వేద మంత్రాలు యజుర్వేద సంహిత. శుక్ల యజుర్వేదంలో మాధ్యందిన సంహిత, కణ్వ సంహితలు ఉన్నాయి. కృష్ణ

యజుర్వేదంలో సంహిత , బ్రాహ్మణ భాగాల విభజన కనిపించదు . స్పష్టత లేకపోవడమే కృష్ణ శబ్దం (చీకటి) పొందడానికి కారణమై ఉండవచ్చునని ఒక అభిప్రాయం . కృష్ణ యజుర్వేదంలో తైత్తిరీయ , కఠ, మైత్రాయణీ శాఖలు ఉన్నాయి .

సామవేదం

61 భాషలు

- వ్యాసం
- చర్చ
- చదువు
- సవరించు
- చరిత్ర

పరికరాల పెట్టె

స్వరూపం
దాచు

పాఠ్యం

చిన్న

ప్రామాణిక

పెద్ద

వెడల్పు

•

ప్రామాణిక

వెడల్పుగా
రంగు (beta)

•

ఆటోమాటిగ్గా

ప్రకాశవంతంగా

చీకటిగా
వికీపీడియా నుండి
(సామవేదము నుండి దారిమార్పు చెందింది)

ధారావాహిక లోని భాగం

హిందూధర్మం

• హిందుత్వ
• చరిత్ర
విస్తరించు
భావనలు
విస్తరించు
భారతీయ దర్శనములు
విస్తరించు
హిందూ దేవతలు
విస్తరించు
ధర్మశాస్త్రములు
విస్తరించు

అభ్యాసములు
విస్తరించు
తత్వవేత్తలు
విస్తరించు
ఇతర విషయములు

హిందూమత పదకోశం

• v

• t
• e

ఈ వ్యాసానికి సంబంధించిన రచనలు

హిందూధర్మశాస్త్రాలు

వేదములు (శ్రుతులు)

ఋగ్వేదం · యజుర్వేదం

సామవేదము · అధర్వణవేదము

వేదభాగాలు

సంహిత · బ్రాహ్మణము

అరణ్యకము · ఉపనిషత్తులు

ఉపనిషత్తులు

ఐతరేయ · బృహదారణ్యక

ఈశ · తైత్తిరీయ · ఛాందోగ్య

కఠ · కేన · ముండక

మాండూక్య ·ప్రశ్న

శ్వేతాశ్వర

వేదాంగములు (సూత్రములు)

శిక్ష · ఛందస్సు

వ్యాకరణము · నిరుక్తము

జ్యోతిషము · కల్పము

స్మృతులు

ఇతిహాసములు

మహాభారతము · రామాయణము

పురాణములు

ధర్మశాస్త్రములు

ఆగమములు

శైవాగమం · వైఖానసము ·పాంచరాత్రము

దర్శనములు

సాంఖ్య · యోగ

వైశేషిక · న్యాయ

పూర్వమీమాంస · ఉత్తరమీమాంస

ఇతర గ్రంథాలు

భగవద్గీత · భాగవతం

విష్ణు సహస్రనామ స్తోత్రము · త్రిమతాలు

లలితా సహస్రనామ స్తోత్రము · శక్తిపీఠాలు

శివ సహస్రనామ స్తోత్రము

త్రిమూర్తులు · తిరుమల తిరుపతి

పండుగలు · పుణ్యక్షేత్రాలు

... ·...

ఇంకా చూడండి

మూస : హిందూ మతము § వర్గం : హిందూమతం

సామవేదం పేరుతో ఇతర వ్యాసాలున్నాయి. వాటి లింకుల కోసం సామవేదం (అయోమయ నివృత్తి) చూడండి.

చతుర్వేదాలలో ఒకటి సామవేదము Samaveda manuscripts exist in many Indic scripts. Above: దేవనాగరి, Below: గ్రంథ.

చతుర్వేదాలలో ఒకటి సామవేదము (సంస్కృతం: सामवेद). సామం అనగా మధురమైనది. వేదం అనగా జ్ఞానం అని అర్థం. అంటే ఇది యాగాలలో దేవతల
గొప్పతనాన్ని మధురంగా కీర్తించేది. నాలుగు వేదాల క్రమంలో మూడవది. దీనిని వేదవ్యాసుడు జైమిని మహర్షికి బోధించాడు. దీనిలో మొట్టమొదటి భాగాలు క్రీ.పూ 1000 వ శతాబ్దానికి చెందినవిగా భావిస్తున్నారు. ప్రాముఖ్యతలో, పవిత్రతలో, సాహిత్య విలువల్లో ఋగ్వేదం తర్వాత రెండవ స్థానంలో ఉంటుంది.

వేదాల మధ్య సంబంధం

వేదాలలో మూడు విధాలైన మంత్రాలున్నాయి - ఋక్కులు, యజుస్సులు, సామములు. ప్రత్యేమైన ఛందస్సులో ఉన్న పద్య శ్లోకం ఋక్. వచన రూపంలో (ఛందస్సు లేకుండా) ఉన్నను యజుస్సులు. గానానికి అనుగుణమైన పద్యశ్లోకం సామము. ఒకే శ్లోకం ఋక్కుగాను లేదా సాముగాను వివిధ సందర్భాలలో ప్రస్తావింపబడవచ్చును. ఋగ్వేదంలో అధ్యయన బద్ధమైన ఋక్కులున్నాయి. యజ్ఞాలలో ఉచ్ఛరింపబడే మంత్రాలు యజుర్వేదంలో ఉన్నాయి. ఇవి కొన్ని యజుర్మంత్రాలు, కొన్న ఋగ్వేదమంత్రాలు. సామవేదంలో సామములున్నాయి. అధర్వణ వేదంలో ప్రధానంగా ఋక్కులు, కొన్ని యజుస్సులు ఉన్నాయి.

[1]

1895 లో రాల్ఫ్ గ్రిఫిత్ ప్రచురించిన సామవేదం ఆంగ్లానువాదం పీఠికలో ఇలా వ్రాశాడు

[2] వేదాల క్రమంలో మూడవదిగా చెప్పబడే "సామవేదం" లేదా "పవిత్ర
గానాల వేదం" ఋగ్వేదం తరువాతి ముఖ్యస్థానాన్ని కలిగి ఉంది. ఇందులో ముఖ్యాంశం యజ్ఞాలలో ఉద్గాత గానం చేసే స్తోత్రాలు. ఋగ్వేదం లోని వివిధ స్తోత్రాలను, శ్లోకాలను ఇందులో తిరిగి అమర్చినట్లుగా అనిపిస్తున్నది. ఈ అమరిక క్రమానికి మూల ఋగ్వేదంలోని క్రమంతో సంబంధం లేదు. యజ్ఞయాగాది కార్యాలలో ఉపయోగపడేందుకు వీలుగా వినియోగం బట్టి ఇలా అమర్చినట్లున్నారు. ఇలా పునర్వవస్థీకరించిన సామములు కొన్ని (ప్రస్తుతం మనకు లభిస్తున్న) మూల ఋగ్వేదంలోని శ్లోకాలకు యధాతథం కాగా మరి కొన్ని సామములు గణనీయంగా మార్పు చెందినట్లున్నాయి. మరి కొన్ని సామములు ప్రస్తుతం లభించే ఋగ్వేద పాఠం కంటే పురాతనమైనవిగా అనిపిస్తాయి. గానం చేసేటప్పుడు ఈ శ్లోకాలను ఉచ్ఛారణాపరంగా ప్రత్యేకమైన విధానంలో గానం చేయాలి. సామవేద గానాలను ఎప్పుడు సంకలనం చేశారో ఊహించడం సాధ్యం కావడంలేదు. అలాగే సంకలనకర్త పేరు కూడా మౌఖిక సంప్రదాయ పరంగా లభించడం లేదు.

సామవేదంలో 1875 మంత్రాలు ఉన్నాయి. ఒక్కొక్కదానికి ప్రత్యేకమైన ఛందస్సు ఉంది. సామవేదంలోని 1875 మంత్రాలలో చాలావరకు ఋగ్వేద సంహితలో ఉన్న 10,552 మంత్రాలలోనుండి యధాతథంగా తీసుకొనబడ్డాయి. ఈ సారూప్యం పాఠానికి మాత్రమే వర్తిస్తుంది. ఉచ్ఛారణా విధానం మాత్రం సామవేదంలో వేరుగా ఉంటుంది. భగవద్గీత 10-22 లో "వేదములలో నేను సామమును" అని కృష్ణుడు చెప్పడాన్ని బట్టి సామవేదానికి ఉన్న ప్రాముఖ్యతను ఊహించవచ్చును.

సామవేదం శాఖలు
[మార్చు]

సామవేద సంహితకు మూడు శాఖలున్నాయి. వాటిలో కౌతుమీయ శాఖ ప్రాచుర్యంలో ఉంది. జైమినీయ శాఖ కర్ణాటక ప్రాంతంలోను, రాహయణీయ శాఖ మహారాష్ట్ర ప్రాంతంలోను ప్రాచుర్యంలో ఉన్నాయి. వీటిలో కౌతుమీయ, రాహయనీయ శాఖలలో మంత్రాలు, ఉచ్ఛారణావిధానం ఒకటే కాని మంత్రాల క్రమంలో తేడా ఉంది. జైమినీయ శాఖలో 1693 మంత్రాలు మాత్రమే ఉన్నాయి. కాని ఇందులో ఎక్కువ గానాలు (3681) ఉన్నాయి. సామవేదం ఒక్కొక్క అధ్యాయంలోను ఋగ్వేదంలోని ఒక్కొక్క మండలంనుండి మంత్రాలు గ్రహించబడ్డాయి. ఒక్కొక్క అధ్యాయం ఒకో దేవత గురించి ఒకో ఛందస్సులో కీర్తిస్తుంది. ఉదాహరణకు సామవేదం మొదటి అధ్యాయంలో 11 మంత్రాలున్నాయి. వీటిలో 10 మంత్రాలు ఋగ్వేదంలోనివే. 11 వ సామవేద మంత్రం మాత్రం ఋగ్వేదంలో కనిపించదు. ఋగ్వేదంలో పేర్కొన్న దేవతల పేర్లే సామవేదంలో పేర్కొనబడ్డాయి. కాని "పవమాన సోముడు"
గురించిన స్తోత్రాలు మాత్రం ఎక్కువగా ఉన్నాయి.

[1]

అథర్వణ వేదం
59 భాషలు
• వ్యాసం
• చర్చ
• చదువు
• సవరించు
• చరిత్ర

☐ పరికరాల పెట్టె

స్వరూపం
దాచు

పాఠ్యం

- ○ చిన్న
- ○ ప్రామాణిక
- ○ పెద్ద

వెడల్పు

- ○ ప్రామాణిక
- ○ వెడల్పుగా

రంగు (beta)

- ○ ఆటోమాటిగ్గా

ప్రకాశవంతంగా

చీకటిగా
వికీపీడియా నుండి
(అధర్వణవేదము నుండి దారిమార్పు చెందింది)

ధారావాహిక లోని భాగం

హిందూధర్మం

• హిందుత్వ
• చరిత్ర
విస్తరించు
భావనలు
విస్తరించు
భారతీయ దర్శనములు
విస్తరించు
హిందూ దేవతలు
విస్తరించు
ధర్మశాస్త్రములు
విస్తరించు
అభ్యాసములు
విస్తరించు
తత్వవేత్తలు
విస్తరించు
ఇతర విషయములు

హిందూమత పదకోశం

• v

• t

• e

ఈ వ్యాసానికి సంబంధించిన రచనలు

హిందూధర్మశాస్త్రాలు

వేదములు (శ్రుతులు)

ఋగ్వేదం · యజుర్వేదం

సామవేదము · అధర్వణవేదము

వేదభాగాలు

సంహిత · బ్రాహ్మణము

అరణ్యకము · ఉపనిషత్తులు

ఉపనిషత్తులు

ఐతరేయ · బృహదారణ్యక

ఈశ · తైత్తిరీయ · ఛాందోగ్య

కఠ · కేన · ముండక

మాండూక్య ·ప్రశ్న

శ్వేతాశ్వర

వేదాంగములు (సూత్రములు)

శిక్ష · ఛందస్సు

వ్యాకరణము · నిరుక్తము

జ్యోతిషము · కల్పము

స్మృతులు

ఇతిహాసములు

మహాభారతము · రామాయణము

పురాణములు

ధర్మశాస్త్రములు

ఆగమములు

శైవాగమం · వైఖానసము ·పాంచరాత్రము

దర్శనములు

సాంఖ్య · యోగ

వైశేషిక · న్యాయ

పూర్వమీమాంస · ఉత్తరమీమాంస

ఇతర గ్రంథాలు

భగవద్గీత · భాగవతం

విష్ణు సహస్రనామ స్తోత్రము · త్రిమతాలు

లలితా సహస్రనామ స్తోత్రము · శక్తిపీఠాలు

శివ సహస్రనామ స్తోత్రము

త్రిమూర్తులు · తిరుమల తిరుపతి

పండుగలు · పుణ్యక్షేత్రాలు

... ·...

ఇంకా చూడండి

మూస : హిందూ మతము § వర్గం : హిందూమతం

అధర్వణ వేదం (సంస్కృతం: अथर्ववेद,) హిందూ మతంలో పవిత్ర
గ్రంథాలైన చతుర్వేదాలలో నాలుగవది.

[1] అధర్వణ ఋషి పేరు మీదుగా దీనికాపేరు
వచ్చింది. సాంప్రదాయం ప్రకారం ఇది రెండు వర్గాల ఋషులచే సంకలనం చేయబడింది. ఒకటి అధర్వణులు, రెండు అంగీరసులు. అందుకనే దీని ప్రాచీన నామం అధర్వాంగీరస వేదం. ఋగ్వేదంలానే ఇది కూడా స్తోత్రాల చే కూర్చబడింది కానీ ఇందులో కొన్ని మంత్ర విద్యకు సంబంధించిన విషయాలు కూడా ఉన్నాయి.

[2]

ఇందులో ఆత్మలు, ప్రేతాత్మలు, మొదలైన వాటిని గురించి వివరించబడి ఉంటాయి కాబట్టి అధర్వణ వేదాన్ని చాలామంది గుప్త విజ్ఞానంగా భావిస్తారు. ఇందులో వేదకాలంలో సామాన్య మానవులు ఎలా ఉండేవారన్న విషయాలు కూడా ఉటంకించబడ్డాయి.

వైద్యశాస్త్రాన్ని గురించిన మొట్టమొదటి ప్రస్తావన ఇందులోనే ఉంది. రోగాలకు కారణమయ్యే క్రిమి కీటకాదుల వంటి జీవుల గురించిన సమాచారం కూడా ఇందులో పొందుపరచబడి ఉంది. ఇందులో యుద్ధ విద్యల గురించి కూడా సమాచారం ఉంది. ముఖ్యంగా బాణాలకు విషం పూయడం, విషపు వలలను తయారు చేయడం, శత్రు సైనికులను రోగపీడితుల్ని చేసే క్రిమి కీటకాదుల ప్రయోగం మొదలైన విషయాలు వివరించబడ్డాయి.

మూలరూపం
[మార్చు]

చరణవ్యూహ అథర్వణవేదము (శౌనక మహర్షికి ఆపాదించబడింది) తొమ్మిది శాఖలు, లేదా పాఠశాలలు జాబితా:

[3]

1. [పిప్పలాద] Error: {{Transliteration}}: transliteration text not Latin script (pos 1: ప) (help), దక్షిణ నర్మదా నది ప్రాంతాలు
2. [స్తౌద] Error: {{Transliteration}}: transliteration text not Latin script (pos 1: స) (help)
3. [మౌద] Error: {{Transliteration}}: transliteration text not Latin script (pos 1: మ) (help)
4. [శౌనకీయ] Error: {{Transliteration}}: transliteration text not Latin script (pos 1: శ) (help), ఉత్తర నర్మదా నది ప్రాంతాలు

5. [జాజల] Error: {{Transliteration}}: transliteration text not Latin script (pos 1: జ) (help)
6. [జలద] Error: {{Transliteration}}: transliteration text not Latin script (pos 1: జ) (help)
7. [కుంతప] Error: {{Transliteration}}: transliteration text not Latin script (pos 1: క) (help)
8. [బ్రమవాద] Error: {{Transliteration}}: transliteration text not Latin script (pos 1: బ) (help)
9. [దేవదర్శ] Error: {{Transliteration}}: transliteration text not Latin script (pos 1: ద) (help)
10. [చారణవైద్య] Error: {{Transliteration}}: transliteration text not Latin script (pos 1: చ) (help)

అథర్వణ వేదం లోని ఉపనిషత్ జాబితా

[మార్చు]

1. అన్నపూర్ణ ఉపనిషత్
2. అధర్వ శిఖ ఉపనిషత్
3. అధర్వ శిర ఉపనిషత్
4. ఆత్మ ఉపనిషత్
5. భస్మ జాబాల ఉపనిషత్
6. భావన ఉపనిషత్
7. బృహద్ జాబాల ఉపనిషత్
8. దత్తాత్రేయ ఉపనిషత్
9. దేవి ఉపనిషత్
10. గణపతి ఉపనిషత్ (గణపత్యుపనిషత్తు)
11. గరుడ ఉపనిషత్
12. గోపాల తపనియ ఉపనిషత్
13. హయగ్రీవ ఉపనిషత్
14. ప్రశ్న ఉపనిషత్ (ప్రశ్నోపనిషత్తు)
15. ముండక ఉపనిషత్ (ముండకోపనిషత్తు)
16. మాండుక్య ఉపనిషత్ (మాండూక్యోపనిషత్తు)
17. కృష్ణ ఉపనిషత్
18. మహా వాక్య ఉపనిషత్
19. నారద పరివ్రాజక ఉపనిషత్
20. నృసింహ తపనియ ఉపనిషత్
21. పర బ్రహ్మ ఉపనిషత్
22. పరమ హంస పరివ్రాజక ఉపనిషత్
23. పాశుపత బ్రాహ్మణా ఉపనిషత్
24. రామ రహస్య ఉపనిషత్
25. రామ తపనియ ఉపనిషత్
26. శాండిల్య ఉపనిషత్
27. సీతా ఉపనిషత్

28. సూర్య ఉపనిషత్ (సూర్యోపనిషత్తు)
29. త్రిపాద్వి భూతి మహానారాయణ ఉపనిషత్
30. త్రిపుర తపిని ఉపనిషత్
31. శరభ ఉపనిషత్